జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 22,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10



## ఎస్సారెస్పీ ప్రధాన కాలవను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

**రాయపర్తి, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి.**



రబి సీజన్లో రైతులకు పంటలకు నీరు ఇవ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం అధికారులతో కలిసి డిబిఎం 2 ప్రధాన కాలువను పరిశీలించారు. సందర్భంగా రబి సీజన్లో రైతులందరికీ నీటి సమస్య తలెత్త కుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా రాయపర్తి, వర్ధన్నపేట ,పర్వతగిరి, మండలాలలో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈ .ఈ. ఎం శంకర్ చౌహాన్, పి .కిరణ్ కుమార్ డిప్యూటీ ఈ. ఈ., రాయపర్తి, ఎన్ .రాజు డిప్యూటీ ఈఈ వర్ధన్నపేట , ఏ. ఈ. లు బాల దాసు, డి. నందకుమార్, వై .ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం పనిచేస్తే..

# కేసుల పాలు చేసుండ్లు..

## అయినవాళ్లపైనే.. కేసులు..





- నియోజకవర్గంలో సొంత పార్టీ కార్యకర్తలపైనే కేసు నమోదు చేస్తున్నవైనం..
- ఎమ్మెల్యే పేరుతో ట్రస్టులు పెట్టి లక్షలు ఖర్చు చేసిన దక్కని గుర్తింపు..
- నియోజకవర్గంలో అన్నిగ్రామాల్లో అసంతృప్తి

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):**

పరకాల నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు కేసుల పాలవుతున్నారు. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో కార్యకర్తలు పార్టీని కాపాడుకోవడానికి.. ఇటు అధిష్టానానికి దగ్గర కావడానికి.. ఎన్నో ప్రయత్నాలు చేస్తూ.. ఖర్చుల పాలు అవుతున్నారు. ఎంత డబ్బు ఖర్చు చేసి పార్టీ కోసం పని చేసినప్పటికీ.. పార్టీలో గుర్తింపు దక్కకపోవడం, మరోవైపు చిల్లర రాజకీయాలు చేస్తూ.. కొందరు నాయకులు చిన్నచిన్న కేసులను ముఖ్య కార్యకర్తలపై మోపుతున్నారు. దీంతో నియోజకవర్గంలో పార్టీలో పూర్తిస్థాయిలో అసంతృప్తి చోటుచేసుకుంది. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తల పైనే చిన్న చిన్న విషయాల్లో కేసులు నమోదు చేయడంతో.. పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. నియోజకవర్గంలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో నెలకొన్న.. ఓ విషయంలో. నాయకుల తీరుతో కార్యకర్తల్లో పూర్తిస్థాయిలో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. పార్టీ కోసం పని చేస్తే కేసుల పాలు కావాల్సి వస్తుందని కార్యకర్తల్లో అసహనం స్పష్టం అవుతోంది. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోని ఓ మండలంలో.. ఓ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని. ఓ గ్రామములో ఓ కార్యకర్త ఏకంగా ఎమ్మెల్యే పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవలు అందిస్తూ.. లక్షల్లో ఖర్చు చేస్తున్నాడు. ఎమ్మెల్యే పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్నప్పటికీ ఆ కార్యకర్తకు పూర్తిస్థాయిలో గుర్తింపు దక్కడం లేదు. చిన్నాచితక విషయాలకు ఆయనపై ఆరోపణలు మోపి.. కేసులపాలు చేస్తున్నట్లు పార్టీలో గుసగుసలు వినపడుతున్నాయి. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు లభించడం లేదంటూ అభియోగాలు వినవస్తున్నాయి. స్థానిక ఎస్సై అధికార పార్టీలో కొద్దిపాటి చురుకుగా ఉన్న కార్యకర్తలను టార్గెట్గా చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ మండలాల్లోని కార్యకర్తలకు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ బ లో ే ఎ తా ని కి పనిచేసిన కార్యకర్తలకు పూర్తి స్థాయి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత స్థానిక శాసన సభ్యులు , మండల పార్టీపై ఉందని కార్యకర్తలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానంలో మార్పు రానట్లయితే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భవితవ్యం ఇబ్బందిగా మారే అవకాశం ఉందని చర్చలు సాగుతున్నాయి. పార్టీలో నెలకొన్న గ్రూపుల కారణంగా గ్రామాల్లో పార్టీలో చీలికలు ఏర్పడుతున్నట్లు తెలుస్తుంది. పార్టీని ఒకే తాటిపై నడిపించాల్సిన బాధ్యత ముఖ్య నాయకుల పై ఉందని కార్యకర్తలు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. పార్టీలో ఇదే తంతు కొనసాగితే భవిష్యత్తులో గ్రామాల్లో పార్టీకి ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో కార్యకర్తల్లో అసహనం రాజ్యమేలుతుంది. అధిష్టానం నుంచి ఎలాంటి సూచనలు ఉన్నాయో.. అన్నది అర్థం కాకుండా.. అయోమయంలో కార్యకర్తలు పడిపోయారు. కాంగ్రెస్ కార్యకర్తల భవిష్యత్తు ఇబ్బందిగా మారిందని చర్చలు మెండుగా వినిపిస్తున్నాయి.



## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
### మొబిలైజర్ జన్ను ప్రభాకర్




**రాయపర్తి , ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి :**

బాలల హక్కుల పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని షేర్ ఎన్జీవో మొబిలైజర్ జన్ను ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి లో షేర్ ఎన్జీవో జస్ట్ రైడ్ ఫర్ చిల్డ్రన్స్ పోజిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీలో సూర్య గ్రామైక్య, శివసాయి గ్రామైక్య సంఘం మహిళలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికలకు వాహనం ఇచ్చినట్లయితే లక్ష రూపాయల జరిమానాతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని ,అన్నారు. బాలికలు సోషల్ మీడియా పరంగా చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మానవ అక్రమ రవాణాకు గురికావోద్దని అన్నారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలకు 90% తెలిసిన వారి ద్వారానే జరుగుతున్నాయని అందుకే అప్రమత్తంగా ఉండాలని ఉన్నారు. మైనర్ మైనర్ బాలికలను వేధించిన, అసభ్యంగా ప్రవర్తించిన, టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 100 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి . ఎ . సీసీ . పావని, సి. ఎ యాకయ్య, సంఘం అధ్యక్షురాలు స్రవంతి, ఐత పూలమ్మ, సంఘం సభ్యులు చెడుపాక సారమ్మ, గారే మాధవి, గారే పద్మ,మాచర్ల సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూరు డైరీ ని సందర్శించిన టీఎస్. డబ్ల్యూ.ఆర్. ఎస్ విద్యార్థులు



**రాయపర్తి, ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి. :** పి ఎం .ఎస్ . హెచ్ .ఆర్ ఐ. పథకంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల ,రాయపర్తి విద్యార్థులను ఫీల్డ్ విసిట్ లో భాగంగా శుక్రవారం ముల్కనూర్ మహిళా డైరీ కో ఆపరేటివ్ సొసైటీ కి తీసుకువెళ్ళడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపల్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా సహకార బ్యాంకు కి తీసుకువెల్లి అందులో జరిగే వివిధ కార్యక్రమాలను వివరించదం జరిగిందని తరువాత విద్యార్థులు డైరీ ఫారం లోని వివిధ రకాల యంత్రాలను పరిశీలించి, ఆధునిక పద్ధతులలో పాల సేకరణ, పాల ప్యాకెట్ తయారీ విధానం, సరఫరా గురించి అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆగ్నెస్ పాఠశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు




**డోర్నకల్ ఫిబ్రవరి21( ప్రజాజ్యోతి) :** డోర్నకల్ మండల కేంద్రంలోని సెయింట్ ఆగ్నెస్ పాఠశాల ప్రిన్సిపాల్ హేలేన్ రాణి, కరస్పాండెంట్ పసల ఆంటోనీ ఆధ్వర్యంలో శుక్రవారం మాతృభాషా దినోత్సవం ఘనంగానిర్వహించారు. తెలుగు తల్లి వేషధారణలోవిద్యార్థులు అలరించారు. విద్యార్థులకు చిత్రలేఖన,చేతిరాత,మెమొరీ గేమ్స్, పద్యాలు,కవితలు తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన మేఘన అశ్వినిలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హెలెన్ రాణి కరస్పాండెంట్ ఆంటోనీ మాట్లాడుతూ మాతృ భాష ఏదైనా అది తల్లితో సమానమని మనం తల్లికి ఎంత గౌరవం ఇస్తామో మాతృ భాషకు కూడాఅంతే గౌరవం ఇవ్వాలని అన్నారు. మాతృ భాష మీద పట్టుఉన్న వ్యక్తి ఏభాషనైనా సులభంగా నేర్చుకోగలడని పేర్కొన్నారు. కన్నతల్లిని మించిన దైవం తెలుగు మించిన భాష మరొకటి లేవనివారు అన్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ తెలుగువాడిగా పుట్టినందుకు గర్వ పడాలని మాతృభాష అందరికీ ఉగ్గుపాలవంటిదని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, ధనలక్ష్మి, రజిత, ఉపేంద్ర,పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





**ఆత్మకూరు, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత వేసి గెలిపించగలరని కోరుతూ శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు నీరుకుల్ల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ గారు పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. పులి సరోత్తం రెడ్డి గారు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, జీవో 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉ పా ధ్యా య ు ల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి గారు ముఖ్యులని అన్నారు. ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు (1) బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, వంగాల బుచ్చిరెడ్డి, టింగిలికారి సత్యనారాయణ, బయ్య పైడి ఆచార్య, అల్లి మహేందర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ధర్మన్న..

**-కాట్రపల్లి గ్రామంలో మాజీ ఎంపిటీసీ సౌరం సంపత్ తల్లి యకమ్మ,స్పందన కుటుంబాలను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే**



**సంగెం,పిబ్రవరి21,(ప్రజాజ్యోతి):** కార్యకర్తల కష్ట సుఖాలలో ఎల్లప్పుడు తోడుగా ఉంటానని ఏ ఒక్క కార్యకర్త అధైర్యపడొద్దు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ సౌరం సంపత్ తల్లి యాకమ్మ మృతిచెందగా ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన స్పందన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి,మాజీ జెడ్పిటీసీ గూడా సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు పులుగు సాగర్ రెడ్డి,నాయకులు గాయపు రాజురెడ్డి,బుచ్చిరెడ్డి,మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి**

**- పిఓలు,ఏపిఓల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన ప్రిసైడింగ్ ఆఫీసర్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్,మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పిఓలు,ఏపిఓ లను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకునిఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గ దర్శకాలు,నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే,శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింతఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని,గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26న ఉదయం 8 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని,చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడిందా లేదా అన్నది జాగ్రత్తగా సరి చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు. చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా స్వేచ్ఛా యుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. నిర్లక్ష్యానికి తావిస్తూ,తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులుతీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు,బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు,అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పిఓలదేనని అన్నారు. పోలింగ్ పూర్తైన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా,శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం పోలింగ్ డే సందర్భంగా పిఓ లు,ఏపీఓలుతీసుకోవాల్సిన జాగ్రత్తలు ,నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్,ములుగు తహశీల్దార్ విజయభాస్కర్, పర్యవేక్షకులు సలీం,శివ కుమార్ తదితరులు ఉన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




**నర్సంపేట/ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసన తెలియజేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను తక్షణమే విడుదల చేయాలని అన్నారు ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ఈ ప్రభుత్వం ఇప్పటివరకు కూడా వాటిని అమలు చేయకపోగా విడుదల చేయడం లేదని అన్నారు విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విధంగా విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్న టువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబ ర్స్మెంట్ విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్ చందు రాజకుమార్ ఆకాష్ వినయ్ పాల్గొన్నారు.

## కర్టసి డే శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట డిపో మేనేజర్

**నర్సంపేటఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట డిపో మరియు బస్టాండ్ ఆవరణలో కర్టసి డే (మర్యాదపూర్వకమైన )రోజు సందర్భంగా ప్రయానికులకు గులాబీ పుష్పాలు అందించి శు భాకాంక్షలు తెలిపిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి అనంతరం డిపో యందు గేట్ మీటింగ్ కార్యక్రమంలో ఉద్యోగులకు పలు సూచనలు చేసారు ముఖ్యంగా బస్సులో ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉంటూ చిరునవ్వు తో పలకరించే విదంగా డ్యూటీ చేయాలనీ కోరారు. బస్సులో ప్రయాణికులకు డిపో సిబ్బంది తేజశ్విని, ఉమాదేవి, రాంబాబు, నరేందర్ తో కలిసి గులాబీ పుష్పాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బిఎస్పి జిల్లా ఈసీ మెంబర్ గా తాటి ధనాకర్ నియామకం



**వెంకటాపురం,ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కడపాక రాజశేఖర్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన తాటి ధనాకర్ ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లాలో ఉన్న ప్రతి మండలంలోని గ్రామాలలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం చేస్తామని అన్నారు. అగ్రవర్ణ పార్టీలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలకు ఎన్నికల్లో డబ్బు,మద్యం ఆశ చూపి మన ఓట్లను వాళ్ల గెలుపుకు ఉపయోగించుకొని మనల్ని బానిసలుగా చూస్తున్నారని అన్నారు. బిఎస్పి పార్టీ బహుజనులలో ఓటు చైతన్యం కల్పించి అధికారానికి దూరంగా ఉన్న కులాలకు అధికారాన్ని అందించడమే బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతం నచ్చి పార్టీలో చేరదామని వచ్చిన మహేష్,సమ్మయ్య,కుమార్, సాయిరాం,బాబురావు ,విజయ్,పవన్ కుమార్ లకు జిల్లా అధ్యక్షుడు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## సహకార సంఘాలలో ఎరువులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద

**వర్ధన్నపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి ):**
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఉదయం వర్ధన్నపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి గ్రామం, పర్వతగిరి మండలంలోని చౌట పల్లి లలో గల కర్షక సేవ సహకార సంఘాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సహకార సంఘాల ఎరువుల ను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు మందు లను, కోపరేటివ్ సొసైటీ రికార్డులను పరిశీలించారు. రైతుల కు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయి ంచాలనికలెక్టర్ ఆదేశిం చారు. ఈ సందర్భంగా అక్కడే ఎరువులు కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసు కుని, యూరియాను ఎక్కువగా వినియగించకుండా అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు. నల్లబెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో ముచ్చ టించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తు న్నారా అని ఆరా తీశారు. ఇష్టపడి చదవి భావి భారత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ లు, నోట్ బుక్స్ లను కలెక్టర్ అందించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి, అనురాధ, పాఠశాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.



## జ్ఞాపక శక్తి పై అవగాహన సదస్సు

### - విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మోటివేషనల్ స్పీకర్ వజ్రం నాగేశ్వరావు

**లిజెడ్ పి హెచ్ ఎస్ (జి)లో.. జ్ఞాపకశక్తి పై అవగాహన సదస్సు.**
గార్ల మండల కేంద్రంలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాల లో జ్ఞాపక శక్తి పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా మోటివేషనల్ స్పీకర్ వజ్రం నాగేశ్వరరావు హాజరై ఆసక్తి, సాధన, తర్ఫీదు, పునఃశ్చరణ ద్వారా సమకూరే జ్ఞాపకశక్తి ఛాన్స్, వరం కాదని, కేవలం ఛాయిస్ లాంటిదని మోటివేషనల్ స్పీకర్ వజ్రం నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు జ్ఞాపకశక్తి –అవగాహన అంశంపై ఆయన దృశ్యాల తో కూడిన విశ్లేషణతో వివరించారు. చదివినది, విన్నది, చూసినది, అనుభవపూర్వకముగా ఏర్పడినది ఏదైనా సరే మళ్లీ తిరిగి గుర్తుకు తెచ్చుకోవడానికి వీలుగా మెదడులో పదిల పరుచుకునే శక్తినే "జ్ఞాపకశక్తి "అంటారన్నారు. నెగిటివ్ ఫిలింలో ఫోటో దాగి ఉన్నట్లే, జ్ఞాపకశక్తి లేదు అనుకోవడం తన శక్తిని తాను తక్కువ అంచనా వేసుకోవడమే అన్నారు. శాస్త్రవేత్తల అభిప్రాయం మేరకు పామర




ంల నుంచి పండితుల వరకు జ్ఞాపకశక్తి ఒక్కటేనని, పూర్వజన్మ సుకృతం కాదని, వరం అంతకన్నా కాదని, కేవలం ప్రాక్టీస్ ద్వారానే సంక్రమిస్తుంద న్నారు. ఎవరికి సూపర్ క్వాలిటీస్ అంటూ ప్రత్యేకత లు ఉండవని సైంటిస్టులు అభిప్రా యాలను గుర్తు చేశారు. ఆయా పాఠ్యాంశములకు సంబంధించిన పాఠ్యాంశ భాగంలోని అర్థాన్ని అవగాహనతో అర్థం చేసుకుంటే విషయం బాగా గుర్తుంటుంది అన్నారు. నా కర్మని నా దురదృష్టమని, నా తలరాత, నా విధిం ాత, నా మతిమరుపు అంతే నా గతి ఇంతే, చదివింది గుర్తుండదు మర్చిపోతాను, నాకు జ్ఞాపకశక్తి తక్కువ అని తనలో తాను బలహీనతలు సృష్టించుకో వద్దన్నారు. న్యూనత భావాలకు లోనుకాకూడదని ఆయన సూచించారు. నేను బాగా చదవగలను, నేను చదివింది పరీక్షలో రాయగలను, నేను అనుకున్న జిపిఎస్ సాధించగల నని విద్యార్థులు పాజిటివ్ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. అర్థం కాని అంశాలను ఆయా సబ్జెక్టు టీచర్ల ద్వారా తెలుసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పిల్లలతో పోల్చకుండా మీరు బాగా చదవగలరని ప్రోత్సహించాలన్నారు. తదుపరి ఆ పాఠశాల సిబ్బంది మోటివేషనల్ స్పీకర్ వజ్రంను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆ పాఠశాల హెచ్ఎం మాచర్ల సుందర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాలో బోధన సిబ్బంది మాటేటి వెంకటేశ్వరరావు, టి మంజుల, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు పి వెంకట్ రెడ్డి, ఎండి అబ్దుల్లా, పి నరసింహస్వామి, పి ఈ టి మంగ్య రజని లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన పత్రికా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్,వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావుతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి టిపియుఎస్ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి ఉపాధ్యాయ లోకం విద్యావంతులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా డిఏల పెండింగులు అనేవి తెలంగాణ రాష్ట్రంలో 5కు పైగా పెండింగ్ చేసిన ఘనత బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ సిఎంలు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకునే నాయకులే లేరని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో గెలిచిన ఎమ్మెల్సీలు తమ స్వప్రయోజనాల కోసం గతంలో స్వతంత్రంగా నిలబడిన అభ్యర్థులు గెలిచిన తర్వాత అధికారంలో ఏపార్టీ ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడం జరిగిందని అన్నారు. దీంతో ఉపాధ్యాయుల సమస్యలు పట్టించుకునే నాధుడే లేడన్నారు. బిజెపి ఉపాధ్యాయులకు అండగా నిరంతరంగా ఉపాధ్యాయుల సమస్యల గురించి పోరాడుతున్నారని అన్నారు. 317 జీఓ విషయంలో భారతీయ జనతాపార్టీ ఉపాధ్యాయుల కోసం జైలుకు వెళ్లిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. అధికారంలో ఉన్నా..లేకున్నా భారతీయ జనతా పార్టీ ఇటు ప్రజల పక్షాన,ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా కల్తీ ఆహారాన్ని విద్యార్థులకు ఇస్తూ ఫుడ్ పాయిజన్ అయిన సందర్భాలు నేటికీ చూస్తున్నామని తెలిపారు. ఒకసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి బిజెపి మీకు అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు, శాసన మండలి సభ్యులు,రాజ్య సభ సభ్యులతో పాటు 18 మందికి పైగా నాయకులు ప్రజాక్షేత్రంలో ఎన్నుకోబడిన వారు ఉపాధ్యాయులకు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు అసెంబ్లీ జిల్లా ప్రభారీ డాక్టర్ విజయ చందర్ రెడ్డి,నియోజకవర్గ ప్రభారి వెన్నంపల్లి పాపన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీర కృష్ణవేణి నాయక్, ఎస్టీ మోర్చా ప్రదాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్ లాల్,జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవింద్రాచారి, భర్తాపురం నరేశ్,జిల్లా ఎమ్మెల్సీ ప్రముఖ్,జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు,ఏనుగు రవిందర్ రెడ్డి,సీనియర్ నాయకురాలు గుగులోతు స్వరూప,పల్లా బుచ్చయ్య, ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగ రాజు,పైడాకుల మల్లేశ్, మార్క సతీష్,తాళ్ళపల్లి లక్ష్మణ్,వినుకోలు చక్రవర్తి, కౌన్సిల్ మెంబర్ ఇమ్మడి రాకేశ్,రెడ్డి శ్రీనివాస్, వావిలాల జనార్దన్,మేరుగు సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




**గార్ల, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి.నాగూర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ప్రపంచ మాతృభాష దినోత్సవాన్ని 1999 నుంచి నిర్వహిస్తున్నారని చెప్పారు. మనిషి జీవితంలో మొదటిగా నేర్చుకొనే భాష మాతృభాష, అమ్మమాట మాతృభాష అన్నారు. అందుకే ప్రతి బిడ్డ అమ్మను కాపాడుకున్నట్లే మాతృ భాషను కూడా కాపాడుకోవాలని తెలిపారు. శిశువు తల్లిపాలు తాగుతూ తల్లి ముఖం నుండి అలవాడిన శబ్దాలను అనుసరిస్తూ ఎలాంటి కష్టం లేకుండా నేర్చుకునే భాషను మాతృభాష అంటారు అని ప్రముఖ కవి పండితుడు నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ పరభాష ద్వారా విద్యాబోధన అంటే సోపానాలు లేని సౌధం లాంటిదని అన్నారు ప్రపంచ మాతృభాషా దినోత్సవం ప్రతి ఏటా ఫిబ్రవరి 21న జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం.రామ్మోహన్ రావు, డాక్టర్ డి.చార్లీ, ఏ రాజేష్ ,డాక్టర్ జి.సుందరయ్య,కే శ్రీనివాస్, వీరన్న అధ్యాపకులు ఎండి అరుణ్ రషీద్, కే.హరికృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలి

**రాయపర్తి , ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి ఉద్యమ కారుడుని గుర్తించి ప్రతి ఒక్కరికి 250 చదరపు గజముల స్థలమును,, జార?ండ్ తరహాలో రూపాయలు 25,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఉద్యమకా రుడి కుటుంబానికి రూపాయలు 10 లక్షలు సబ్సిడీ రుణంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకుల నుండి ఇప్పించాలని, ప్రతి ఉద్యమకారుడిని గుర్తించడానికి ఐడీ కార్డు మాదిరిగా ప్రభుత్వము వారు గుర్తింపు కార్డును ఇవ్వాలని, దాని ద్వారా రైలు, బస్సులలో ఉచితముగా ప్రయాణిం చుటకు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం కల్పించే పథకాలలో ఉద్యమకారులకు వారి కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత కల్పించాలని కోరుచూ శుక్రవారం పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టడం జరిగినది. ఇందులో సీనియర్ ఉద్యమకారులు మందాటి సుదర్శన రెడ్డి, సుదగాని వెంకటేశ్వర్లు, ఎండి నయీమ్, నాగండ్ల భాస్కర్, ఊడుగుల వెంకన్న, మంద యాకూబ్ రెడ్డి, మునావత్ సేవలాల్, మునావతి లక్ష్మణ్ తేజావత్ సంతోష్, రావు రాజిరెడ్డి, చిలుముల్ల యాకయ్య,



మాలోతు దేవేందర్, ముత్యం రవి, తాళ్ల పెల్లి స్వామి, పరమేశ్వర్, బోడ పట్ల నారాయణ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగా ణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాల్సి న భాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యకారులు చేసిన పోరాటాలు ,త్యాగాల వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాట యిందని అన్నారు. ఆలాంటి ఉద్యమ కారులను గతప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని,ఈ ప్రభుత్వం ఉద్యమకారులు పట్ల నిర్లక్షం వహిస్తుందని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుం దన్నారు. ఇప్పటికైనా 250 గజాల ఇంటి స్థలం,గుర్తింపు కార్డులు,ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చవ లసిన అవసం ం ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు దగ్గు ప్రభాకర్ రావు,సీనియర్ ఉద్యమకారుడు అబ్బ గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎండి.రహిమొద్దీన్ ,మాజీ ఎంపిటిసి గాజుల శ్రీనివాస్, నర్ర భద్రయ్య,శెట్టి శ్రీధర్,రెడ్డి పరుశరాములు,జర్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ పల్లం పద్మ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్ లో వేస్తున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి శుక్రవారం పర్యవేక్షించారు. ఎస్ఆర్ఆర్ తోట కీర్తి బార్ నుండి పుట్నాల మిల్లు వద్ద వరకు వేస్తున్న ప్రధాన రహదారి రోడ్డు పనులను పర్యవేక్షించారు. అదేవిధంగా అధికారులకు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కార్పొరేటర్ మాట్లాడుతూ 33వ మరియు 32వ డివిజన్లో మధ్యలో ఉండే ఈ రోడ్డుకి తన డివిజన్ నిధుల నుండి రోడ్డు వేస్తున్నానని అన్నారు. అదేవిధంగా ఏ సమస్య ఉన్న నేరుగా సంప్రదించాలని అన్నారు ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఎస్పీ జిల్లా ఈసి మెంబర్ గా తాటి ధనాకర్ నియామకం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన తాటి దనాకర్ ను బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఆదేశాలమేరకు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా (ఈసి)నియమించడం జరిగిందని జిల్లా అద్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ములుగు జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాలలో పార్టీని బలోపేతం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం చేస్తామని అన్నారు. అగ్రకుల పార్టీలు బానిసలుగా వాడుకొని మద్యం,డబ్బు,ఆశ చూపెట్టి మన ఓట్లను వారి గెలుపుకు ఉపయోగిస్తున్నారని విమర్శించారు. జనాలలో ఓటు చైతన్యం చేసి అధికారానికి దూరంగా ఉన్న కులాలకు అధికారం అందచేయడమే బిఎస్పీ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో అగ్రకుల పార్టీలకు ఓటు రూపంతో బుద్ధి చెప్పి బహుజన సమాజ్ పార్టీ గెలుపు దిశగా ప్రయాణం కొనసాగిస్తామని అన్నారు. అనంతరం నూతనంగా బిఎస్పీలో చేరిన కార్యకర్తలు మహేష్, సమ్మయ్య,కుమార్, సాయిరాం,బాబూరావు, విజయ్, పవన్ కుమార్ లకు బిఎస్పీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**టేకుమట్ల ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**



భూపాలపల్లి జిల్లాలో బుధవారం జరిగిన రాజలింగమూర్తి హత్య విషయంలో ఎంతటి వారినైనా శిక్షించాలని డిమాండ్ చేస్తున్న టేకుమట్ల బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ రాజలింగ మూర్తి హత్య విషయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కొమిటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. కావాలనే కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఎఫ్ఐఆర్ లో భూవివాదమే కారణమని చూపెట్టారు అని అన్నారు. హత్య విషయంలోరాజకీయం చేయడం మంచిది కాదని హత్యకు భూ వివాదాలు కారణమని స్థానిక ప్రజలుపోలీసులు చెప్తున్నప్పటికీ కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, కేటీఆర్,హరీష్ రావు, గండ్ర వెంకట రమణారెడ్డి పై అనవసరపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. హత్యపై నిజ నిజాలు తెలియాలంటే సిబిఐ అధికారులతో విచారణజరిపిం చాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులు ఎవరైనా తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నాం.మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఇకనైనా ఈ చిల్లర చేష్టలు మానుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల ఉపాధ్యక్షులు బొడ్డు సదానందం, మాజీ ఎంపీపీ బందెల నరేష్,మాజీ ఎంపీటీసీ పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్ యాదవ్,నల్లబెల్లి రవీందర్,మారం లింగారెడ్డి,గువ్వాడి లక్ష్మన్,లింగంపల్లి ప్రభాకర్ రావు,ఇండ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'అచ్చ వర్ష'..జన్మదిన వేడుకలు..

**-కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

**సంగెం,ఫిబ్రవరి21(ప్రజాజ్యోతి):**



యూత్ కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని గవిచర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి.మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చ నాగరాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు కత్తి నరేష్ గౌడ్,ఆగపాటి రామకృష్ణ,గుం డేటి శ్రీకర్,గ్రామ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఈ యాసంగి పంటకు సాగునీటిని అందించాలి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

రఘునాథపల్లి: రైతులకు గోదావరి నీటిని విడుద ల చేసి యాసంగి పంటకు సాగు నీటిని అందించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న,రైతు సంఘం జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం రెండవ మహాసభ ముప్పిడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. మేకల గట్టు, ఖిలాషా పురం పటేల్ చెరువులో నీరు లేక, బోర్లలో సైతం నీరు లేక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నా యని వారు తెలిపారు. వెంటనే గోదావరి జలాలు విడుదల చేసి ఖిలాషాపురం పటేల్ చెరువు, మేకల గట్టు చెరువు, ఎర్రగడ్డ తండా, పొట్టి గుబ్బడి తండా, ఆంధ్ర తండా, మంగళ్ బండ తండలోని చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఇటుకాల హనుమాజీ,రైతు సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడి ఎల్లయ్య,మండల కార్యదర్శిగా సాధన అశోక్ ను ఎన్నుకోగా మొత్తం 13 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకుడు కావటి యాదగిరి, నాయకులు కంబాల వెంకన్న, రామగుండం దశరథ,సాదం అశోక్, ముప్పిడి ఎల్లయ్య, సురుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ టిపిసిసి అధ్యక్షుడు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షులు సురేందర్ రావులను సన్మానించి న కాంగ్రెస్ నాయకులు.



**రాయపర్తి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండల కేంద్రంలోని మాజీ టి.పి.సి.సి కార్య దర్శి బిల్లా సుధీర్ రెడ్డి ని,మరియు మండల మాజీ రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి,కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన గన్నరం గ్రామపార్టీ అధ్యక్షుడు చిట్టే ఎల్లేష్ మండల పార్టీ నాయకులు,జనగాం యాకన్న, సారంగం,రాయపర్తి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ఉబ్బని అశోక్, అబ్బరిబోయినా నర్సయ్య, రాజిడి దయాకర్ రెడ్డి,జనగాం బిక్షపతి,కాముటం వీరాస్వామి, మునిగల కొమురయ్య, అల్లాడి రాజు,అబ్బరబోయిన సోమరాజు ,అయితే ప్రవీణ్,అల్లాడి కరుణాకర్,అల్లాడి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికోయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారయణ రెడ్డి అలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా అలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది. ఈ లొంగు బాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా (ప్రస్తుతం ఇతను జైలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావో యిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్ మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను (ప్రస్తుతం మహారాష్ట్ర జైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కదారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.

**పాల్పడిన నేరాల వివరాలు..**

పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయ పడిన సంఘటనతో పాటు, అబుజ్ మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు.

**లొంగుబాటుకు గల కారణాలు.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితులు కావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితం గా లొంగు బాటు అయ్యేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దనంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## సొసైటీ ఇసుక క్వారీల అనుమతులకై ప్రజావాణిలో దరఖాస్తు



**వాజేడు, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లో గిరిజన ఇసుక సొసైటీల మీద జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో ఉన్నటువంటి అన్ని గిరిజన ఇసుక సొసైటీలకు జాయింట్ ఇన్స్పెక్షన్ అయినటువంటి డీఎల్ఎస్సి పై కంప్లైంట్ చేసి సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా ఇసుక క్వారీలకు వన్ కిలోమీటర్ పరిధి అవతల నుండి ఉన్నటువంటి సొసైటీ ఇసుక క్వారీలన్నీటికి అటవీ శాఖ ఈకో సెన్సిటివ్ జోన్ పరిధిలో ఎన్ఓసి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టింగ బుచ్చయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజావాణిలో పాల్గొని దరఖాస్తు అందజేశారు. గిరిజన సొసైటీలకు అనుమతి ఇచ్చినప్పుడే స్థానిక గిరిజనులకు ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని ఉపాధి లభిస్తుందని, అదే విధంగా స్థానిక గిరిజనుల ఆర్థిక సముదాయాలు క్షీనిస్తాయని వినతి పత్రంలో పొందుపరిచారు. అనంతరం టింగ బుచ్చయ్య మాట్లాడుతూ దరఖాస్తును స్వీకరించిన వైస్ చైర్మన్ ప్లానింగ్ బోర్డ్, ప్రజావాణి కార్యక్రమం ఇంచార్జ్ జి. చిన్నారెడ్డి సంబంధిత అధికారులకు దరఖాస్తును పంపించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారని అన్నారు. టింగ. బుచ్చయ్య, తొర్రె శ్రీను, ఈసం. రాజు, తొర్రె రమేష్, దబ్బ కట్ల. సుమన్, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## యువ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న వెల్ది సీనియర్ క్రీడాకారుడు కావటి నాగేష్ కబడ్డీ దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి నాగేష్ మాట్లాడుతూ యువకులను ప్రోత్సహిస్తే ఊరికి మంచి పేరు తెచ్చినవారవుతారని క్రీడల్లో పాల్గొనే వారు మానసికంగా ఆరోగ్యపరంగా దృఢంగా ఉత్సాహంగా ఉంటారని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండి ఇతర క్రీడాకారులకు ఆదర్శవంతంగా నిలిచే అవకాశం ఉంటుంది. కాబట్టి నేను మాజీ క్రీడాకారునిగా నా వంతు సహకారంగా ప్రతిరోజు మైదానానికి వచ్చే యువకులకు కబడ్డీ దుస్తులను అందించడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విధంగా గ్రామంలోని స్థిరపడిన యువత యువకులకు ప్రోత్సాహం అందిస్తే ఆ ప్రోత్సాహంతో ఎంతోమంది యువ క్రీడాకారులను తయారు చేయడానికి మంచి అవకాశం ఉంటుందని మాజీ క్రీడాకారుడు చెరుకు రవి సూచించారు. క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన నాగేష్ కీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మోదుగు శ్రీనివాస్, యెర్ర శ్రీనివాస్, సింగపురం అఖిల్, గుర్రాల అయ్యప్ప, జీడికంటి సాయి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటిసి పులి



**టేకుమట్ల ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలోని పెద్ద పల్లి గ్రామానికి చెందిన కొదారి లక్ష్మీ ఐలయ్య దంపతుల కుమారుడు హరీష్ వివాహం కీర్తన వేడుకలలో పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించినా మాజి జెడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి. వారివెంటకాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మోతె రాజమౌళి, ఆదగాని రామారావు, చింతలపల్లి స్వామి రావు,మాదాసి మహేందర్,ఏనుగు లచ్చిరెడ్డి,,వ్యాసనవేణి సతీష్ రావు,గొనె శ్రీనివాస్ రావు, జంగపల్లి సారయ్య, వాసాల రవి,తెలంగాణ వాణి రిపోర్టర్ అంబల కుమారస్వామి,యువ నాయకులు పొన్నమనేని ప్రవీణ్ రావు,కోదారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల దారి మళ్లింపుపై ఎంపీడీవో కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ లపై చర్యలు తీసుకోవాలి



**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** 15 లక్షల రూపాయల గ్రామపంచాయతీ నిధులను పంచాయతీ కార్యదర్శి కొట్టూరి సోమేశ్వర్, ఎంపీడీవో పరవస్తు శేషాద్రి సూరి, గ్రామ ప్రత్యేక అధికారి (ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ) మహేందర్ లు దారి మళ్లింపు చేశారని ఆరోపిస్తూ శుక్రవారం మండలం లోని పెదబాయి తండాకు చెందిన గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టా రు. గ్రామస్తులు సీనియర్ అసిస్టెంట్ జ్ఞానేశ్వర్ కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్పంచ్ ల పదవీకాలం ముగిసిన అనంతరం గత సంవత్సరకాలం నుండి గ్రామంలో ఎలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలు, మెయింటెనెన్స్ లు చేపట్టకపోగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను దారి మళ్లించినట్లు ఆరోపించారు. గత సర్పంచు హయాంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను వారికి చెల్లించకుండా ఈజీఎస్ ద్వారా వచ్చిన నిధులు 9 లక్షల 14,300, ఎస్ ఎఫ్ జి 14 – 15 వ ఫైనాన్స్ నిధులు 2,90, 000, గ్రామంలో ఇంటి పన్ను వసూళ్లు 3,90,000 మొత్తం 15 లక్షల రూపాయలను బండారి నాగరాజు అనే ఒకే వ్యక్తి ఖాతాలోకి మళ్లించినట్లు ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి అక్రమాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా పది రోజుల క్రితం జిల్లా అధికారులు పంచాయతీ కార్యదర్శుకి బదిలీ ఉత్తర్వులు ఇచ్చినా ఎంపీడీవో మాత్రం కార్యదర్శికి రిలీవ్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ నిధుల దారి మళ్లింపులో ఎంపీడీవో హస్తం ఉన్నదని, సమగ్ర విచారణ చేపట్టి, దారి మళ్లిన నిధులను రికవరీ చేసి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ అశోక్, రమేష్, లక్ష్మతి, మహేందర్, జయరాం, భాస్కర్, వెంకన్న, పాండియా, చంద్రు, కేక్య, లాల్ సింగ్, శ్రీను, ఉపేందర్, నరసింహా, బాలాజీ, మహేందర్, శంకర్, భీమ్లా ,రమేష్, రామచందర్, సురేందర్, నరేందర్, మల్లేష్, లాలు, జమ్మూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ గెలవాలంటే నర్సిరెడ్డి గెలవాలి: తాడూరి సుధాకర్



**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** ఈనెల 27న జరగనున్న వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు తాడూరి సుధాకర్ ఉపాధ్యాయులను కోరారు. నర్సిరెడ్డి గెలిస్తే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు, కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు. రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదితర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, కేర్ టేకర్లను నియమించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 6 సంవత్సరాలుగా నిజాయితీ, నిబద్ధతతో నర్సిరెడ్డి పనిచేశారని, శాసన మండలిలో అనేక అంశాల మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించారని, విద్యారంగ బాగు కోసం గెలిపించాలని కోరారు. ధన రాజకీయాలను ఓడించాలని, ఉపాధ్యాయ సమస్యల మీద స్పష్టమైన అవగాహన ఉన్న నర్సిరెడ్డిని శాసన మండలి కి మొదటి ప్రాధాన్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

**- వాజేడు ఎస్ఐ రాజ్ కుమార్**



**వాజేడు, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆదేశాల మేరకు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో వాజేడు మండలంలో ఎస్ఐ రాజ్ కుమార్, సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి చెరుకూరు గ్రామంలోని అన్ని కిరాణా షాపులను, పరిసరాలను, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి వచ్చిపోయే వాహనాలను నార్కోటిక్స్ డాగ్ టీంతో క్షుణ్ణంగా శుక్రవారం తనిఖీలు చేశారు. అనంతరం ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ గంజాయికి బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని, యువత తప్పుడు మార్గంలో పోకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. మండలంలో ఎవరైనా గంజాయి విక్రయించిన, గంజాయి సేవించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జాకారం గురుకులాన్ని రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టం ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
ములుగు మండలంలోని జాకారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్/జూనియర్ కళాశాలను శుక్రవారం రాత్రి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్,మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి,బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని,వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏరోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులు రావడం లేదు కదా..? అని అడుగగా పురుగులు రావడంలేదని నిర్వహకులు తెలిపారు. అలాగే కలెక్టర్ నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించారు. తర్వాత విద్యార్థుల తో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నా,రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు విద్యార్థుల స్టడీ అవర్ను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలాడుతారని, భవిష్యత్తులో మీరేం అవుతారని,వీం ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే..జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని,మానసిక ఒత్తిడికి గురికావద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని,భవిష్యత్ లక్ష్యసాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏవైనాసమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# పూడిక తీస్తుండగా క్రేన్ కూలి ఇరువురు మృతి

**- చికిత్స పొందుతున్న ఇరువురు**



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
. పూడిక తీస్తుండగా క్రేన్ కూలి ఇరువురు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో పూడిక తీస్తున్న బావిలో క్రేన్ తో పాటు బావిలో పడి గురువారం ఒకరు మృతి చెందగా శుక్రవారం తీవ్ర గాయాలతో బాధపడుతున్న మరొకరు మృతి చెందగ మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఏడు మేకల సంపత్ తన వ్యవసాయ బావిలో పూడిక తీసేందుకు క్రేను తో పాటు కూలీలను మాట్లాడాడు. అదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య, నల్గొండ జిల్లా మర్రిగూడెం మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన గండికోట ఎల్లయ్య(70), అతని కుమారుడు వెంకటేష్ ముగ్గురు కలిసి బావిలోకి దిగారు. ఎల్లయ్య బావిలో నుండి క్రేన్ తో పాటు పైకి వస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా క్రేను బావిలో పడి అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వేల్పుల వెంకటయ్య పరిస్థితి విషమంగా మారడంతో చికిత్స పొందుతూ మరణించాడు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వైద్య శిబిరం



**వాజేడు, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ఆదేశాల మేరకు వాజేడు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహమునందు మాతా శిశు వైద్య అధికారి డాక్టర్ యోహిత ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ యోహిత పరిశుభ్రత గురించి విద్యార్థులకు తెలియజేసి మాట్లాడుతూ మీఆరోగ్యం మీచేతిలో ఉందని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ వెంకటరమణ, స్టాఫ్ నర్స్ అనుష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోస్ట్ కార్డు ఉద్యమ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశారు. తెలంగాణ ఉద్యమ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు మేనిఫెస్టో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కళాకారులను ఉద్యమకారులను గుర్తించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కళాకారుల బంధువుగా కావాలని కోరుకుంటూ తెలంగాణ నిరుద్యోగ కళాకారులు ఉద్యమకారులు పోస్ట్ కార్డు ఉద్యమం చేస్తున్నారు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ చీమ శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కన్వీనర్ ఎల్ల పోశెట్టి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ ప్రముఖ కళాకారుడు ప్రముఖ కళాకారుడునంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్, గడ్డం సుధాకర్ ,పాలేటి రాజు ,పిలుపుమేరకు ఎల్కతుర్తి మండలం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలం కన్వీనర్లు కో కన్వీనర్లు కలిసి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టడం జరిగింది . 51

# ఎమ్మెల్సీగా ఆల్ఫోర్స్ డాక్టర్ ఉట్కూరి నరేందర్ రెడ్డినీ గెలిపిద్దాం



**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి**

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ అభ్యర్థినీ గెలిపే లక్ష్యంగా బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు ఆల్ఫోర్స్ డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండలం కేంద్రంలో మరియు వివిధ గ్రామాలలో పట్టభద్రుల ఓటర్ల దగ్గరకి వెళ్లి ప్రచార కార్యక్రమం చేసినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వుట్కూరి నరేందర్ రెడ్డి విజయం కోసం ఎల్కతుర్తి మండల పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు క్రమ సంఖ్య 2వ నెంబర్ పై నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. పట్టభద్రులు దుష్ప్రచారాలతో కొంతమంది ఓట్ల కోసం వస్తారు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియా వారియర్స్ ఆక్టివ్ గా ఉండాలని పిలుపునిచ్చారు. అపార విద్యావేత్తగా, జ్ఞానిగా పేరుపొందిన విద్యా సంస్థలను నడిపిస్తున్న వుట్కూరి నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంత ఉందని అన్నారు వారితో పాటు ఎల్కతుర్తి మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి)స్పష్టం చేశారు. వివిధ గ్రామా శాఖ అధ్యక్షులకు ఓటర్ లిస్ట్ పంపిణి చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సుకినే సంతాజి,ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, రవీందర్, రమేష్, తిరుపతి, నరేందర్, శ్రవణ్, రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రమేష్ బాబు, తిరుపతి, సీనియర్ నాయకులు పాక రమేష్, గొడిశాల రాజయ్య గౌడ్, అంబాల జగన్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అంబాల రాజు, వినయ్, ప్రదీప్, వెంకట్, నితిన్,అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.


# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

**నర్సంపేటఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణంలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా గొట్టే వెంకన్న తండ్రి కొమరయ్య, కాట్రపల్లి గ్రామం కేసముద్రం మండలం అను అతను మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టు బడగా, మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి అయిన గొట్టే వెంకన్నను ఈరోజు 21.02.2025 నాడు న్యాయస్థానం ముందు హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నర్సంపేట 3 రోజుల జైలు శిక్ష విధించగ, ఇతన్ని జైలు కు తరలించడం అయినది.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఏర్పాట్లను పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల (మార్చి) 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల



నిర్వహణలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, పాఠశాల విద్య, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, పోస్టల్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మార్చ్ 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హనుమకొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను రాయనున్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**-కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం**



**పరకాల, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ గృహ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలో మున్సిపల్ పరిధిలో 4,9,15,18,19, వార్డుల పరిధిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్నాయని, వ్యాపార సముదాయాలు సైతం అనుమతి మేరకు కాకుండా ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు నిర్మిస్తున్నారు. పరకాల టౌన్ ప్లానింగ్ విభాగం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అనేక నిర్మాణాలు అనుమతులు లేకుండానే పట్టణ పరిధిలో కొనసాగుతున్నాయి. నూతన భవన నిర్మాణాల పట్ల విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు హేమంత్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## మహిళ సాధికరణకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బిజెపి

**- హనుమకొండ జిల్లా బిజెపి కార్యదర్శి ఎర్రరామన్న**


**పరకాల, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**



ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా పదవి చేపట్టడం గర్వించదగ్గ విషయమని హనుమకొండ జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి, ఆర్య వైశ్య యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రామన్న అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మహిళ సాధికరణలో భాగంగా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తు దేశ రాజధాని అయిన ఢిల్లీలో ఒక వైశ్య బిడ్డను ముఖ్యమంత్రిగా చేసినందుకు ఆర్యవైశ్య సంఘం తరపున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తుందని అందుకు నిదర్శనమే ఈరోజు ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా నియమకమైందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం సంసిద్ధంగా ఉండాలని కోరారు. గ్రామాలలోని రైతులు ,మహిళలు యువతతో సహా పట్టణంలో ఉన్న ప్రజలందరూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనతో దేశం సౌభాగ్యంగా ఉందని రాబోయే రోజుల్లో బిజెపి పార్టీని పటిష్ట పరచడానికి ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**- టి ఆర్ ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్..**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామంలో శుక్రవారం నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తెలంగాణ ఉద్యమ నాయకురాలు గుగులోతు కమల బాయి దేవయ్య ల కుమారుడు రాంప్రసాద్ - రాజేశ్వరి . రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హింగే రవీందర్, పులింటి శ్రీనివాస్, వేముల రమేష్, అంజాల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**వాజేడు, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
గుర్తింపు లేని మొక్కజొన్న విత్తన కంపెనీ ఏజెన్సీలు రైతులను నిలువునా ముంచుతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన మండల అధ్యక్షుడు మొడెం నాగరాజు మొక్కజొన్న పంటలను పరిశీలించి ఆరోపించారు. వాజేడు మండలంలోని హైటెక్ మొక్కజొన్న వేసి నష్టపోయిన రైతుల పంటచేలను శుక్రవారం క్షేత్ర స్థాయి పరిశీలన చేసి మండలంలోని ఇప్పగూడెం, గుమ్మడిదొడ్డి గ్రామాల మొక్కజొన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాండ్ మొక్కజొన్న పేరుతో రైతులను దగా చేశాయని, మొక్కజొన్న వ్యవసాయంలో బాండ్ పత్రం రైతులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కంపెనికి, రైతుకు మధ్య ఆర్గనైజర్ ఎవరని, దిగుబడి ఎక్కువ వస్తదని నమ్మబలికి ఆర్గనైజర్లు పంట వేపించినట్లు రైతులు వాపోయారని అన్నారు. హైటెక్ మొక్కజొన్న ఆర్గనైజర్ పైన కఠిన చర్యలు తీసుకొని, మోసపోయిన హైటెక్ మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ నాయకుడు పూనెం. భాస్కర్, రైతులు ముత్తెబొయిన. శేషగిరిరావు, కోర్స. సర్వేశ్వరరావు, ముత్తెబొయిన. సాయి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వి-హబ్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 21, ప్రజా జ్యోతి**
మహిళా సాధికారత దిశగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం, మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ను ప్రణాళికతో ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డీఆర్డీఏ, వి-హబ్ అధికారులతో దామెర మండలం ల్యాదెల్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటుకు కలెక్టర్ సమీక్షించారు. ఉదయం ల్యాదెల్ల లో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను వి-హబ్( ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ హబ్ ) ప్రతినిధులు, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి కి, ఉత్పత్తి తయారీకి సంబంధించి వార్షిక ప్రణాళిక ను సమన్వయంతో రూపొంది ంచాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అభ్యర్థుల ఎంపికను పూర్తిచేయాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం తో పనిచేసేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కు చేయూత అందించే విధంగా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేయనున్నట్లు పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని



మహిళా గ్రూపులకు ఏయే అంశాల్లో శిక్షణను నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను, వి- హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహా సజ్జ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓట్ల కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
.పట్టభద్రుల ఓట్ల కోసం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్,ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగ ప్రతినిధిగా నిరుద్యోగ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా,మీ ప్రతినిధిగా నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పొన్నం ప్రభాకర్, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి అదేశాల మేరకు భీమదేవరపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్ అధ్వర్యం లో పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్లి ప్రజా



ప్రభుత్వం చేపడుతున్నా అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మీ మొదటి ప్రాధాన్యత (1) ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించగలరని కోరడం జరిగింది.. పోలింగ్ తేది: 27.02.2025 గురువారం రోజున అందరు తప్పకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పోగుల శ్రీకాంత్, భీమదేవరపల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిట్కూటి అనిల్, భీమదేవరపల్లి మండల ఎం ఎస్ యు ఐ నాయకులు తాళ్ల అరవింద్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు వల్లెపు మహేందర్,నితిన్,ప్రశాంత్,క్రాంతి సిక,బొల్లంపల్లి రాజు,బొల్లంపల్లి రంజిత్,శిహివరాత్రి కృష్ణ,జోడు ముంతల వేణు,కంచరి ప్రవీణ్ ,బొల్లి అఖిల్ మొహమ్మద్ తాహెర్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28 వ జాతీయ సైన్స్ దినోత్సవం

**గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. పదవ తరగతి బాలికలకు బహుమతులు అందజేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. హేమాలత..**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
పదవ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ మరియు ప్రతిభా పురస్కారములు. శుక్రవారం రోజున ఫిబ్రవరి 28వ జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో పదవతరగతి చదువుతున్నటువంటి





విద్యార్థినులకు సైన్స్ టాలెంట్ టెస్టును ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) నిర్వహించి పాఠశాల ప్రిన్సిపాల్ ఏ హేమలత చేతుల మీదుగా బహుమతులు మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థులు బి కళ్యాణి, ఎస్ అక్షిత, కే అక్షర, వి ప్రగతి, బి మేఘన లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మరియు మెమొంటోళ్లు ప్రిన్సిపాల్ చేతుల మీద అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓ అన్నపూర్ణ ,ఎం ఉమారాణి, పి కార్తీక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాబార్డ్ కమిటీ సమావేశంలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్) ఆద్వర్యంలో నిర్వహించిన ఉన్నత స్థాయి కమిటీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (ప్రిన్సిపాల్ సెక్రటరీ) వ్యవసాయ సహకార శాఖ ఎమ్. రఘునందన్ రావుతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ సందర్భంగా వారు ధరణి పోర్టల్ సమస్యలపై, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరుపై, బలహీనంగా ఉన్న బ్యాంకుల పురోగతిపై, సహకార క్రెడిట్ సంస్థల ఆర్థిక స్థితి మరియు అభివృద్ధిపై సహకార సంస్థల బలోపేతంపై, వ్యవసాయ రుణాలపై, పాక్స్ లను మల్టి సర్వీస్ సెంటర్లుగా మార్చడంపై వారు సమీక్ష చేయడం జరిగింది. ప్రభుత్వ ఆర్సిఎస్ లు సురేంద్ర మోహన్, శ్రీనివాస రావు,నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్, టీజీ క్యాబ్ సిజిఎం జ్యోతి,టీజీ క్యాబ్ ఎండీ గోపి(ఐఏఎస్) ఆర్బీఐ డిజీఎం ప్రభుతి సమల్ మరియు నాబార్డ్, టీజీ క్యాబ్,ఆర్బీఐ పాల్గొన్నారు.



## కోటగుళ్ళు శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ ఎస్పీలకు ఆహ్వానం



**గణపురం ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ కు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ను క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, భూపాలపల్లి చిట్యాల సీఐ లు దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, దగ్గు మల్లేష్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలతో సత్కరించి ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. కోటగుళ్ళు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# భద్రకాళి చెరువు మట్టిని ఉపయోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 21,ప్రజా జ్యోతి**

భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఇటుక బట్టీల యజమానులు ఇటుకల తయారీకి, పొలాలను సారవంతం చేసుకునేందుకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు, తదితర అంశాలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యా రాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.





సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మాట్లాడుతూ భద్రకాళీ చెరువు పూడికతీత మట్టిలో ఇప్పటివరకు నాలుగు లక్షల 60 వేల క్యూబిక్ మీటర్లను తీసుకెళ్లేందుకు దరఖాస్తులను తీసుకెళ్లారని అధికారులు తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు గడువు ఉన్నందున మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పివో అజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి, సీఐ సీతా రెడ్డి, మున్సిపల్ డీఈ సంతోష్, మైనింగ్, రవాణా, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి..

**దామెర, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**



పదిలో ఉత్తమ ఫలితాలు సాదించాలని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ హనుమకొండ డిటిడివో ప్రేమకళ తెలిపారు. శుక్రవారం దామెర క్రాస్ రోడ్డులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రానున్న వార్షిక పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెల్ అకాడమిక్ సెల్ మానిటరింగ్ శ్రీరాములు, ఆసీఎంఓ సారయ్య, అంజనమూర్తి తదితరులు పాల్గొని విద్యార్థులకు పరీక్షలు పాటించవలసిన ముఖ్యమైన పలు సూచనలు చేశారు. వార్షిక పరీక్షలలో ర్యాంకులు సాధించడానికి పాటించవలసిన పలు విషయాలను తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడానికి అవసరమైన చిట్కాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి . సురేందర్ రెడ్డి, హెడ్వబ్యాఓ శ్రీమతి ఉపాధ్యాయులు సమ్మయ్య, హరిలాల్, లక్ష్మణ్, రాజన్న, పద్మ, మరియు జయంతి బాయి గార్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని టిఎస్ఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం విద్యార్థినిలకు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని, సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థినులకు తెలిపారు. విద్యార్థులు చదువులో ప్రతిభను కనబరుస్తూ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్, కొడకండ్ల ఎస్సై చింత రాజు, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు. 37

## విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల కొరకు ఈనెల 23 ఆదివారం రోజున నిర్వహించనున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణకు తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికలు) కొడకండ్ల నందు పరీక్షా కేంద్రం (251401), బ్లాక్ ఆఫీస్ చౌరస్తా దగ్గరలో ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థిని/ విద్యార్థులు ఆదివారం రోజున ఉదయం 10 గంటల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు తప్పని సరిగా హాల్ టికెట్ ను వారి వెంట తెచ్చుకోవాలని, ఉదయం 11:00 గంటల తరువాత వచ్చిన వారిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడదని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మానవత్వ చాటుకున్న గణపురం ఎస్సై రేఖ అశోక్

**గణపురం ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**



గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి 27 సంవత్సరాలు అనే యువకుడు తన మిత్రుడితో కలిసి గణపురానికి పని నిమిత్తం బైక్ పై వస్తుండగా గాంధీనగర్ వద్ద ఎదురుగా వస్తున్న మరో బైక్ను తప్పించబోయి కిందపడదా తలకు బలమైన గాయం కావడం జరిగింది. చెవి నుండి రక్తం కారుతూ రోడ్డుపై పడి ఉండగా అదే సమయంలో గణపురం ఎస్ ఐ ఎస్ ఐ గారు అశోక్ గారు గారు డ్యూటీలో వెళ్తుండగా ప్రమాదాన్ని చూసి బాధితున్ని హుటాహుటిన తన యొక్క పోలీస్ వాహనంలో తన సిబ్బందితో తీసుకొని భూపాలపల్లి ఏరియా హాస్పిటల్ కి పది నిమిషాల్లో చేర్పించడం జరిగింది. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కృష్ణారెడ్డిని వరంగల్ హాస్పిటల్ కి కుటుంబ సభ్యులు తరలించారు ఇప్పుడు కృష్ణారెడ్డి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు బాధితున్ని సకాలంలో హాస్పిటల్ కి తరలించడంలో సహాయపడిన గణపురం ఎస్ఐ అశోక్ గారు కానిస్టేబుల్ రాజు మరియు చాకచక్యంగా వ్యవహరించిన డ్రైవర్ రాములు ను కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# కులగణనలో మున్నూరుకాపులను తక్కువగా చూపి కుట్ర చేశారు



**గణపురం ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

తెలంగాణలో మున్నూరుకాపుల జనాభా 28 లక్షలు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన కుల గణన సర్వేలో మున్నూరుకాపులు కేవలం 15 లక్షల మంది మాత్రమే ఉన్నట్లు చూపి కుట్ర చేశారని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల సంపత్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో లెక్క తేలిన ప్రకారంగా మిగతా 13 లక్షల మంది మున్నూరు కాపుల లెక్క ఎక్కడికి పోయిందని పెండ్యాల సంపత్ పటేల్ ప్రశ్నించారు. మున్నూరుకాపు ముద్దుబిడ్డలు ముందుండి వరంగల్లో బీసీ రాజకీయ యుద్ధభేరీ సభ విజయవంతం చేసినప్పటి నుంచీ తమ పీఠాలు కదులుతాయని అగ్రకుల నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిద్ర పట్టడం లేదని పెండ్యాల సంపత్ పటేల్ అన్నారు. అందుకే బీసీ కులాల్లో చిచ్చు పెట్టేందుకు, రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యవంతంగా ఉన్న మున్నూరుకాపుల జనాభాను తగ్గించారని అన్నారు. వాస్తవ లెక్కలు చూపిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఆ తర్వాత ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లలో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని మున్నూరుకాపులను లెక్కల్లో తగ్గించి చూపి, బతికుండగానే చంపేశారని, దీంతో విద్య, ఉద్యోగాల్లో కూడా అవకాశాలు తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 58శాతం ఉండాల్సిన అన్ని బీసీ కులాల జనాభాను కూడా 45శాతానికి తగ్గించి చూపి 40 లక్షల మంది బీసీ జనాభాను గల్లంతు చేశారని అన్నారు. 10శాతం ఈ. డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్ల కోసమే ఓసీ జనాభా పెరిగినట్లు దొంగ జనాభా గణన చేయించారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా అడ్డువచ్చేది మున్నూరు కాపు నాయకులే కాబట్టి మన జనాభాను తగ్గించి చూపారన్నారు. చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీ కులాలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన అవకాశాల కోసం మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మున్నూరుకాపు సంఘం భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల సంపత్ పటేల్ జంగిలి శ్రీనివాసరావు పటేల్ గండు రమేష్ పటేల్ పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి..!

**-పోస్ట్ ఆఫీస్ సేవలు మా బతుకుల్లో వెలుగులు నింపాయి**

**-ప్రమాద బీమా పొందిన కుటుంబ సభ్యులు**



**సంగెం, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

మండలంలోని తీగరాజుపల్లి గ్రామానికి చెందిన సూత్రపు సదయ్య గత కొద్ది రోజుల క్రితం ద్విచక్రవాహనం పై వెళుతుండగా ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోస్టల్ ఇన్సూరెన్స్ అధికారులు తీగరాజుపల్లి గ్రామానికి చేరుకొని సదయ్య కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులను సదయ్య భార్య స్వరూప కుమారుడు రఘుకు 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఇట్టి పోస్టల్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించి ఇన్సూరెన్స్ చేయించిన బిపిఎం ఇటికాల శ్రీధర్ ను ఎస్పిఓఎస్ వరంగల్,రవికుమార్ ,అభినందించారు. పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గ్రామ బ్యాంకు అయిన పోస్ట్ ఆఫీస్ ను సద్వినియోగం చేసుకోవాలని ఐపిపిబి మేనేజర్ ప్రమోద్ తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుతో ప్రజలకు పోస్ట్ ఆఫీస్ సేవల గురించి పూర్తిగా అర్థమైనట్లు గ్రామస్తులు తెలియజేశారు. ఈ విషయం తెలియక ఎన్నో బ్యాంకుల చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడ్డట్లు అవగాహన సదస్సుకు హాజరైన నాయకులు ప్రజలు తెలియజేశారు. ఇక నుండి పోస్ట్ ఆఫీస్ సేవలనే కచ్చితంగా వినియోగించుకుంటామని ఇలాంటి అవగాహన సదస్సు కలిగించి పోస్ట్ ఆఫీస్ సేవల గురించి వివరించినందుకు పోస్ట్ ఆఫీస్ సంబంధించిన ఎస్పిఓ.ఎస్ రవికుమార్ ఐపీఓ సైదానాయక్,ఐపిపిబి మేనేజర్ ప్రమోద్,పోస్ట్ ఆఫీస్ డిపార్ట్మెంట్ అధికారులను ప్రజలు అభినందించారు. ఐపిపిబి మేనేజర్ ప్రమోద్,ఐపిపిబి ఉదయ్,ఎగ్జిక్యూటివ్ లింగమూర్తి,అశోక్,నరేష్, శ్రీధర్,బిపిఎన్ ఎల్లయ్య,పోస్టల్ సిబ్బంది,బజాజ్ ఇన్సూరెన్స్ గ్రూప్ సభ్యులు,గ్రామ మాజీ సర్పంచ్ రమా గోపాల్,మాజీ ఎంపీటీసీ నరసింహస్వామి,సొసైటీ డైరెక్టర్ భాస్కర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం అధ్వర్యంలో "రెడ్ బుక్స్ డే" సందర్భంగా సామూహిక అధ్యయనం



**గార్ల, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

గార్ల: నిరంతరం అధ్యాయనం చేయడం ద్వారా సైద్ధాంతిక స్థాయి పెరుగుతుందని సిపియం మండల కార్యదర్శి అలవాల సత్యవతి అన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో 'రెడ్ బుక్స్ డే' సందర్భంగా సిపియం శ్రేణులు సామూహికంగా అధ్యాయన పఠనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిపియం కేంద్ర కమిటి అమోదించిన రాజకీయ సమీక్ష నివేదికను అధ్యాయనం చేశారు. అధ్యాయనం అనేక సమస్యలకు పరిష్కరమార్గాన్ని చూపుతుందన్నారు . ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు వి. వెంకటేశ్వర్లు, జి. వీరభద్రం, నాగరాజు, కార్మికులు ఉన్నారు.

## ముల్కనూరు డైరీ ని సందర్శించిన గురుకుల విద్యార్థినిలు



**పర్వతగిరి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**

పర్వతగిరి మండకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన 60 మంది విద్యార్థులు శుక్రవారం రోజు ములకనూరులోని పాల డైరీ ని మరియు సహకార సంఘాలను వీక్షించడం జరిగింది. పీఎం శ్రీ లో భాగంగా ఇండస్ట్రియల్ , గ్రీన్ స్కూలు ఫీల్డ్ విజిట్ లో భాగంగా ఈరోజు హనుమకొండ జిలాలోని ములకనూరు గ్రామంలోని స్వకృషి మహిళా డైరీ ని మరియు ములకనూరు సహకార గ్రామీణ బ్యాంకు ను సందర్శించారు. మహిళల చేత నడుపుతున్న పాల ఉత్పత్తి కేంద్రము గూర్చిన అవగాహనను పెంపొందించుకున్నారు.

## "సంఘమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు" ..పోస్టరు ఆవిష్కరణ..

**-సంఘమేశ్వరస్వామి దేవాలయంలో 23-02-2025నుండి27-02-2025 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..**




**సంగెం, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మహాశివ రాత్రి సందర్భంగా శుక్రవారం రోజున బ్రహ్మోత్సవాల పోస్టర్ ను దేవస్థాన కమిటీ సభ్యుల చేతుల మీదుగా చైర్మన్ కందగట్ల నరహరి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ కందగట్ల నరహరి మాట్లాడుతూ...సంగెం మండల కేంద్రంలోని సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం 23-02-2025 నుండి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 27-02-2025 వరకు గురువారం వరకు కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.మహాశివరాత్రి బుధవారం 26-02-2025 రాత్రి 1-15 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం జరుగుతుందని,సాయంత్రం 8గంటలకు శివాలయం దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఆగపాటి రాజు(ఏపిఆర్ ),స్థానిక పూజారి అప్పే నాగార్జున శర్మ,మెట్టిపెల్లి రమేష్,మాజీ సర్పంచ్ గుండేటి బాబు,మాజీ ఎంపిటిసి మెట్టిపెల్లి మల్లయ్య, కోడూరి సధయ్య,మునుకుట్ల కోటేశ్వర్,కక్కెర్ల శరత్,మెట్టిపెల్లి శేఖర్,మునుకుంట్ల మోహన్,పులి సాంబాయ్య,ఇప్పకాయల మనోహర్,లవ్ కుమార్,గుండేటి రాజు,నల్లతీగల రవి,ఉండిలా మల్లికార్జున్,అప్పాల కవిత,ఆగపాటి రామకృష్ణ,మెట్టిపల్లి సునీల్,గుండేటి సునీల్,తాటికొండ శ్రవణ్,తాటికొండ సాయి,గుండేటి రాజేష్,ఎం.డి.రియాజ్ పాషా,గుండేటి ప్రశాంత్,మహంకాళి మొగిలి,గుండేటి మొగిలి,నమ్మిండ్ల ఏలియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ మాయాజాలంలో దివాళ తీస్తున్న రైతులు

**-మిర్చి కొనుగోలలో నాణ్యత ప్రమాణాల కోలమానం లేకపోవడం అన్యాయం**

**నర్సంపేట ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):**



రైతులు ఆరుగాలంకస్తించి పండించిన పంటలను మార్కెట్ మాయాజాలంలో సరైన గిట్టుబాటు ధర రాక దోపిడికి గురవుతూ దివాలా తీస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఖమ్మం కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి రైతుల పంటలు కొనుగోలను పరిశీలించి రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయా మార్కెట్ చైర్మన్లు సిబ్బందితో మార్కెట్ వసతులపై చర్చించారు. పెద్దారపు రమేష్ సోమిడ్డి శ్రీనివాస్ మాట్లాడు తూ రైతులు పండించే అన్ని పంటలకు శాస్త్రీయ పద్ధతిలో నిర్ణయించకపోవడం వల్ల దళారులు వ్యాపారులు కుమ్మక్కై అతి తక్కువ ధర కొనుగోలు చేస్తున్నారని దాంతో పెట్టిన పెట్టుబడి సైతం రాక రైతులు ఆర్థిక సంక్షోభంలోకినెట్టివేయబడుతున్నారని ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే మిర్చి పండించినరైతులని ధరలు భారీగా పడిపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాని పరిస్థితులలో మిర్చి రైతులు ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్లో సరైన మార్కెట్ ధర రావడంలేదని దోపిడీ ఎక్కువగా ఉన్నదని చాలామంది రైతులు ఖమ్మం మార్కెట్ రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా ఉత్పత్తి ఖర్చులు తగ్గాలన్న మార్కెట్లో కనీస వసతులు ఉండాలన్న రాజకీయాల కతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యచరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సందర్భన



బృందంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఓదేల రాజన్న శ్రీనివాస్ లింగయ్య వెంకన్న పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన మొక్కజొన్న రైతులు

**-రైతులకు న్యాయం చేయాలని కోరిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**

**-మొక్కజొన్న రైతులను దగా చేసిన కంపెనీల డీలర్లు**



**వెంకటాపురం,ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం కార్పొరేట్ కంపెనీల డీలర్ల చేత దారుణంగా మోసపోయిన మొక్కజొన్న రైతులను కాపాడాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి శుక్రవారం రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ ను కోరారు. సింజెంట,హై టెక్,మోన్సెంట వంటి మొక్కజొన్న విత్తనాలు వేసి వెంకటాపురం,వాజేడు మండలాల రైతులు నష్టపోయారని తెలిపారు. బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలను అడ్డుపెట్టుకొని కొంత మంది దళారుల అవతారం ఎత్తి రైతులను దగా చేస్తున్నారని అన్నారు.విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలను అనుమతులు లేకుండా గత కొన్నేళ్లుగా మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని వివరించారు.సింజెంట మొక్కజొన్న 4000 ఎకరాలు,హై టెక్ మొక్కజొన్న ఐదువేల ఎకరాలు ,మొన్సెంట్ వెయ్యి ఎకరాల్లో రైతుల చేత వ్యవసాయం చేపిస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు.బాండ్ వ్యవసాయం అని నోటిమాట చెప్పి కంపెనీతో ఆర్గనైజర్లు ఒప్పందం చేసుకొని రైతులకు రావలసిన ప్రయోజనాలను ఆర్గనైజర్లు తన్నుకు పోతున్నారని అన్నారు.సింజెంట మొక్కజొన్న విత్తనం ఎకరానికి మూడు టన్నులు వస్తుందని,హై టెక్ మొక్కజొన్న నాలుగు టన్నులు వస్తుందని,టన్నుకు ఇరవై ఎనిమిది వేలు ధర ఇస్తామని నమ్మబలికి నట్లు వివరించారు.పంట చేతికి వచ్చే సమయానికి మొక్కజొన్న కండెలు తప్ప గింజ ఎక్కలేదని,దిగుబడి ఎకరానికి ఒక టన్ను మాత్రమే వచ్చినట్లు రైతులు కలెక్టర్ ముందు వాపోయారని తెలిపారు.దిగుబడి తగ్గి నష్టపోయామని కంపెనీల ఆర్గనైజర్లను అడిగితే మొఖం చేటే స్తున్నారని అన్నారు.నష్టపరిహారం ఇవ్వం పొమ్మని అంటున్నారని కలెక్టర్ కు తమ సమస్య ను వివరించినట్టు ఆయన తెలిపారు.సింజెంట,హై టెక్, మోన్సెంట మొక్కజొన్న పంటలు వేసి దిగుబడి రాక నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు.కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూకంపెనీ ఆర్గనైజరు ,,రైతులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుసుకొని రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారని నరసింహ మూర్తి తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

**-స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు చురుగ్గా పాల్గొనాలి**

**-యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్**



**పర్వతగిరి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు నిర్వహించిన సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ పదేళ్ల తర్వాత వచ్చిన పేదల ప్రభుత్వం పది కాలాలపాటు మనుగడ సాధించాలంటే ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అన్నారు. మీ గ్రామంలో మీరే మంత్రి, ఎమ్మెల్యే, కదా నాయకుడిగా భావించి మూడు రంగుల జెండాను ముందుకు తీసుకు వెళ్లాలి. అధికారంలో లేని పదేళ్లలో మనం పడిన ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ చేతికి అంది వచ్చిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులకు చేర్చేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తిరుగులేని ఆదిపత్యాన్ని కనబరచాలి. మొదటి ఏడాదిలోనే ఎవరి ఊహకందని పథకాలు ప్రతిగడపకు చేర్చాం. అవినీతి, అక్రమం అనే మాట తలెత్తకుండా ప్రభుత్వం ముందుకు పోతుంది. ప్రజా ప్రభుత్వం పనితీరుతో ప్రతిపక్షాల ఆర్తనాదాలు ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు. వారి ఆశలు ఆవిరి ఆవిరి అయిపోయాయి. పార్టీ గెలుపులో యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకమని రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల మాజీ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పిట్టల లోకేష్, నూనె మణికంఠ, వంగ సాయి పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజగోపాల్**



**పర్వతగిరి,ఫిబ్రవరి21( ప్రజా జ్యోతి):** మండలంలోని ఫర్టిలైజర్ వ్యాపారులు ఇల్లీగల్ గా అనుమతి లేని మందులను, విత్తనాలను రైతులకు విక్రయించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజగోపాల్ హెచ్చరించారు. శుక్రవారం పర్వతగిరి మండల ంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సీఐ బి.రాజగోపాల్, ప్రొవైషనరి ఎస్ ఐ కళ్యాణ్, పర్వతగిరి ఎస్ ఐ బి.ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ తో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గడువు చెల్లిపోయిన పురుగు మందుల గురించి, ఎటువంటి అనుమతులు లేకుండా అమ్ముతున్న పెస్టిసైడ్స్, బయో కెమికల్స్ ను తనిఖీ చేసి, ఫర్టిలైజర్ షాపుకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించారు.

**తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం విడ్డూరం.**

పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మండల కేంద్రంలో చూపెట్టిన రెండు షాపులనే పోలీస్ అధికారులు తనిఖీలు చేశారు. మిగతా ఆగ్రోస్, ధరణి, శ్రీరామ, కృష్ణ తదితర ఫెర్టిలైజర్ షాప్ లను తనిఖీ చేస్తున్నారని తెలిసి అధికారులను చూసి షాపులు బందు పెట్టి వెళ్లారు. అప్పుడే బంద్ పెట్టిన షాపులను తెరిపించకుండా తనిఖీలు చేయాల్సిన అవసరం లేదని పోలీసులను పక్కదోవ పట్టిస్తూ చింత నెక్కొండ వైపు తీసుక వెళ్లడం విడ్డూరంగా ఉందని, పంట చేతికి వచ్చే దశలో ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ ఎందుకు చేస్తున్నారోనని ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తూ, ఫెర్టిలైజర్ షాపుల తనిఖీలను పక్కదారి పట్టిస్తున్న మండల వ్యవసాయ అధికారి పై జిల్లా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

**రైతులకు మేలు చేసిందేమీ లేదు..**

రైతులు సాగు చేస్తున్న పంటలపై నిరంతరం అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఫెర్టిలైజర్ షాపుల యజమానులు యూరియా బస్తాలను రైతులకు అధిక రేటు అమ్మడం, మేమే బయట 320 రూపాయలకు కొనుగోలు చేసి మీకు 300లకు ఇస్తున్నామని, కేవలం మా దగ్గరికి రెగులరుగా వచ్చే వినియోగదారులకే ఇస్తున్నామని చెప్పడం చూస్తుంటే అవి వారి సొంత ఆస్తిగానే పరిగణిస్తున్నారని ప్రజలకు హక్కు ఉందనే ఆలోచన మరిచారని, అలాగే కొందరు ఫెర్టిలైజర్ షాప్ నిర్వాహకులు సర్వర్ పనిచేయడం లేదని రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంటే పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు ఏ విధంగా పని చేస్తున్నారో చెప్పనవసరం లేదని, ఒక చింత నెక్కొండ గ్రామంలో జరిగిన పలు రకాల ఆరోపణలకు సంబంధిత వ్యవసాయ అధికారి రైతులకు చేసిన మేలు ఏమీ లేదని రైతులు బహిరంగనే విమర్శిస్తున్నారు.

## లబ్ధి కోసమే రాజలింగమూర్తి హత్యపై కాంగ్రెస్ నాయకుల శవ రాజకీయాలు

**-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు**

**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి) :** లబ్ధి కోసమే రాజలింగమూర్తి హత్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, రాజలింగమూర్తి హత్యపై సమగ్ర విచారణ జరిపించి, నిజ నిజాలను నిగ్గు తేల్చాలని బీఆర్ఎస్ మొగుళ్లపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజలింగమూర్తి దారుణ హత్యను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాజలింగమూర్తి హత్యకు కారణం భూ తగాదాలే అని పోలీస్ అధికారులు చెబుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మొగుళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ హత్య వెనుక ఉన్నారని అసత్యపు ఆరోపణలు చేస్తూ, కేసును పక్కదారి పట్టించాలని చూడడం దురదృష్టకరమన్నారు. రాజలింగమూర్తి హత్య కేసులో రాజకీయం చేయడం సరికాదని, ప్రజలను పక్కదారి పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలు మాట్లాడొద్దని, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిపై కానీ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కానీ అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రమణారెడ్డి తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడ మచ్చ లేకుండా విద్యార్థి దశ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ గా పనిచేసిన ఘనత ఆయనకున్నదని, పది మందికి సహాయం చేసే గుణమున్న గొప్ప వ్యక్తి గండ్ర వెంకట రమణారెడ్డి అని, ఒక్క కుటుంబాన్ని నాశనం చేసే అంత దుర్మార్గుడు కాదన్నారు. ఎవరి చరిత్ర ఏంటో ప్రజలకు తెలుసునని, ప్రభు త్వంలో ఉన్న మీరు న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నాం కదా అని అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

